శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త** నియోజకవర్గంలోని 20 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి డివిజన్‌లోని ఇస్కాన్ టెంపుల్ సమీపంలో రూ.43 లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. డివిజన్‌లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్, రాష్ట్ర వైసీపీ సేవాదళ్ సెక్రటరీ, 20వ డివిజన్ ఇన్‌ఛార్జి రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్) ఆధ్వర్యంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆ ప్రాంతంలో ఎంపీ ఆదాల ప్రభా కర్‌రెడ్డి 20వ డివిజన్ ఇన్‌ఛార్జి రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్)తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైనా దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి అండగా రూరల్ ప్రజలు నిలవాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరిం చాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, 20వ డివిజన్ ఇన్‌ఛార్జి తాళ్లూరు సురేష్‌బాబు, క్లస్టర్ 2 అధ్యక్ష, ఉపాధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, ఆరుగంట రాజారెడ్డి, వాకాటి వెంకటరామిరెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ




**నెల్లూరు అర్బన్,మార్చి 1,ప్రభాతవార్త** ఎంఎస్ఎంఈ ఫార్మలైజేషన్‌లో భాగంగా రాష్ట్రంలో అన్ని ఎంఎస్ఎంఈలా సర్వే మార్చి ఒకటి నుండి ప్రారంభమైనదని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. ఎంఎస్ఎంఈ సర్వే యొక్క పోస్టర్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా పరిశ్రమల కేంద్ర మేనేజర్ కె.పీ సుధాక ర్,డిఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి పాల్గొన్నారు.జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్‌సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలోని అందరూ ఇంజనీరింగ్ అసిస్టెంట ్,డబ్ల్యూఏఎస్ లకు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని,సర్వే ప్రారంభమైందని తెలిపారు.

## విద్యార్థులకు వరం జగనన్న విద్యా దీవెన




**నెల్లూరు అర్బన్,మార్చి1,ప్రభాతవార్త** విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా జిల్లాలో 46648 మంది విద్యార్థులకు రూ.35.73 కోట్లు నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యాదీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,మేయర్ స్రవంతి,అధికారులు,విద్యార్థులు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల ఆర్థిక కష్టాలతో తమ పిల్లలను ఉన్నత విద్య చదివించడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో వారు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ప్రవేశపెట్టిన జగనన్న విద్యాదీవెన పథకం ఓ వరంగా మారిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2023-24 మొదటి త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు 708.68కోట్ల ఫీజులు మొత్తాన్ని ముఖ్యమంత్రి జమ చేయడం చారిత్రాత్మక నేపథ్యమన్నారు.పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించిన ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

**ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు....**మేయర్ స్రవంతి మన రాష్ట్రముఖ్యమంత్రి విద్యావ్యవస్థలో తీసుకునివచ్చిన విప్లవాత్మక మార్పులతో ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని మేయర్ స్రవంతి అన్నారు.పోటీ ప్రపంచంలో నిలబడి మన విద్యార్థులు కూడా ఉన్నతఅవకాశాలు పొందేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన అనేక సంస్కరణలు ఎంతో ఉపయోగపడుతున్నట్లు చెప్పారు.జగనన్న విద్యాదీవెన పదో తరగతి వరకు చదివి ఆపేసే గ్రామీణ విద్యార్థులతో పాటు,పట్టణ ప్రాంతాల్లోని మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజులు చెల్లించే ఇబ్బందులు తప్పాయన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమమైందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో లవన్న,సోషల్,బీసీ వెల్ఫేర్ అధికారులు రమేష్,వెంకటయ్య,బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

**-తొలిరోజు గైర్హాజరైన 846మంది విద్యార్థులు**

**-పరీక్షాకేంద్రాలను పరిశీలించిన ఆర్ఐఓ,ఉన్నతాధికారులు**



**నెల్లూరు,మార్చి1 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ఈ పరీక్షల్లో తొలిరోజులు జనరల్,ఒకేషనల్ మెత్తంగా కలిపి 27220మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26374మంది హాజరైయ్యారు. 846మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. నగరంలోని పరీక్షాకేంద్రాలైన వేదాయపాలెం శ్రీచైతన్య జూనియర్ కళాశాల, వనంతోపు సెంటర్‌లోని మాస్టర్‌మైండ్స్ కళాశాల, ఏకే నగర్‌లోని కృష్ణచైతన్య, గోమతి నగర్‌లోని జగన్స్, స్టోన్‌హౌస్‌పేటలోని వివేకానంద, నారాయణ కళాశాలలను ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ)డాక్టర్ ఏ.శ్రీనివాసులు పరిశీలించగా జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి 4 కేంద్రాలను, డిఈసి, స్క్వాడ్స్ బృందాలు 31 కేంద్రాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ప్రశాతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్నీ శాఖలను సమన్వయం చేసుకుంటున్నామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్నీ కేంద్రాల వద్ద మంచినీరు. ఓఆర్ఎస్ ప్యాకెట్స్, అవసరమైన తక్షణ ఔషదాల పంపిణీ ఏర్పాటుచేశామన్నారు. అలాగే సుదూర ప్రాంతాలల్లోని విద్యార్థులకు సకాలంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ప్రత్యేక బస్సులు ఏర్పాటుచయటం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరుగకుండా ఉండేందుకు పోలీసు శాఖ అధికారుల సమన్వయంలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశామని తెలిపారు. పారదర్శకంగా పరీక్షలు జరిగేందుకు అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటుచేయటం జరిగిందని, అవకతవకలను పాల్పిడిన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టడంతోపాటూ ఆయా కళాశాలల గుర్తింపును రద్దుచేయటం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థులకు ఏర్పడిన సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు తమ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచయటం జరిగిందని, 08612320312 నెంబర్‌కు కాల్‌చేయ్యాలని ఆయన కోరారు. కాగా పరీక్షలు ప్రారంభమైన తోలి రోజు కావటంతో విద్యార్థులు దేవాలయాలు ,ప్రార్ధనా మందిరాలకు బారులు తీరారు. వారి వారి ఇష్టదైవాలకు పూజలు నిర్వహించి పరీక్షాకేంద్రాలకు చేరుకున్నారు. దీంతో నగరంలోని అనేక దేవాలయాలు, మందిరాల్లో సందడి వాతావరణం చోటు చేసుకుంది.

## బాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన వీపీఆర్



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త** కనపర్తిపాడులో వీపీఆర్ కన్వెన్షన్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాక సంద ర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, టీడీపీ నాయకులు కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

## నీకు కాళ్లు లేకున్నా.. తోడుగా నేనున్నా

**- దివ్యాంగుడిని ఆప్యాయంగా పైకి ఎత్తుకున్న వేమిరెడ్డి**



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తాను అందరివా డినంటూ మరో సారి నిరూపిం చారు. ఓ దివ్యాంగుడు తనను కలవాలని ఎంతో ఉత్సాహంగా ఆయన నివాసానికి వచ్చారు. శాలువా వేసేందుకు ప్రయత్నించిన దివ్యాంగుని ప్రేమకు కరిగిపోయి ఆప్యాయంగా పైకి ఎత్తుకున్నారు. దాంతో అక్కడ ఉన్నవారంతా మనసున్న మా రాజు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అంటూ హర్షం వ్యక్తం చేశారు.

## తిప్పిరెడ్డిపల్లిలో అక్రమ మైనింగ్- అడ్డుకున్న దళితులు



**బ్లాస్టింగ్‌లతో దద్దలిల్లుతున్న ప్రభుత్వ భూములు**

**సైదాపురం, మార్చి 1, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని మైనింగ్ మాఫియా రెచ్చిపోతూ ఎక్కడ పడితే అక్కడ ప్రభుత్వ పట్టా భూముల్లో యధేచ్ఛగా బ్లాస్టింగ్‌లు చేస్తూ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ ఎవరైనా అడ్డుకుంటే వారిపై కూడా దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి రూపాయి కూడా రాయితీ చెల్లించకుండా కోట్ల రూపాయలు దోచుకుంటున్న పరిస్థితి నెలకొంది. వీళ్ళని అడిగే వారు ఆపేవారు లేకపోవడంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పు కుంటూ అధికారులను సైతం లెక్కచేయకుండా తెల్లరాయి తవ్వకాలు సాగిస్తున్నారు. మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పట్టా భూముల్లో రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మైనింగ్ నిర్వహిస్తూ పెద్దపెద్ద శబ్దాలతో బ్లాస్టింగ్‌లు చేస్తూ గ్రామంలో ఉన్న ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ గ్రామంలోని దళితవాడ కాలనీకి అనుకొని యంత్రాలతో అక్రమ మైనింగ్ నిర్వహిస్తుండటంతో దళిత వాడ ప్రజలు శుక్రవారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మా దళితవాడ సమీపంలో ఉన్న ప్రభుత్వ పట్టా భూముల్లో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తూ బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని, ఈ బ్లాస్టింగ్ చేయడం వలన పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో ఎక్కడ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నామని తెలిపారు. రాత్రులు ఈ శబ్దాలకు నిద్ర కూడా రావడం లేదని పసి బిడ్డలు కూడా భయపడే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో ఈ అక్రమ మైనింగ్ జరుగుతుందని, అతను అక్రమార్కులతో చేతులు కలిపి వారి వద్ద నుండి భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని సహకరిస్తున్నాడని వారు తెలిపారు. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారం అధికారులకు తెలిసినా కనీసం స్పందన లేదని ఇక ఎవరికి చెప్పిన ప్రయోజనం లేదని, మేము ఈ తవ్వకాలను అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఓ దశలో మామీద కూడా దౌర్జన్యం చేసే విధంగా ప్రవర్తిస్తూ మాలో మాకే వివాదం సృష్టిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా దళిత వాడను అక్రమ మైనింగ్ నుంచి కాపాడాలని వారు కోరారు. మా గ్రామమంతా పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో భయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని, కొన్ని రోజుల కిందట ప్రభుత్వ భూముల్లో బ్లాస్టింగ్ చేయడంలో ఓ గేదె ప్రాణాలు కోల్పోయిందని, మా గ్రామాన్ని కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు అధిక మొత్తంలో డబ్బులు తీసుకుని అక్రమ మైనింగ్ చేసిన వారికి సహకరిస్తూ గ్రామాన్ని నాశనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సైదాపురం మండలంలో ఎక్కువగా తలుపూరు, జోగిపల్లి, చాగణం రాజుపాలెం, గులించర్ల, లింగసముద్రం, పాలూరు, అనంతమడుగు, ఊటుకూరు గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## వేమిరెడ్డి రాకతో ఆత్మకూరులో రంగులు మారుతున్న రాజకీయం

### దేశం అభ్యర్థిగా మాజీ మంత్రి ఆనం



**ఆత్మకూరు, మార్చి1,ప్రభాతవార్త :** రాజ్యసభ మాజీ సభ్యులు , నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి వీడ్కోలు పలికి 'దేశం' తీర్థం శనివారం పుచ్చుకోనున్నారు. మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నెల్లూరులో జరగనున్న ఈకార్యక్రమం పర్యవసానంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో పెనుతుఫాన్ సృష్టించింది. వేమిరెడ్డి రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలోను రాజకీయాలు రంగులు మారుతున్నాయి. ఇటీవల కాలం వరకు ఆత్మకూరు నియోజకవర్గ 'దేశం' అభ్యర్థిత్వానికి విముఖత చూపుతూ వెంకటగిరివైపు మొగ్గు చూపుతున్న మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి తన రాజకీయ పందాను ఆత్మకూరు వైపు మళ్ళించారు. శుక్రవారం ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడుతో హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో భేటీ జరిగి ఈ బేటీలో ఆత్మకూరు తెలుగుదేశం నియోజకవర్గ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకున్నట్లు తెలుగుదేశం వర్గాల ద్వారా సమాచారం అందింది. ఇప్పటివరకు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీకి దిశ నిర్దేశం లేక చుక్కాని లేని నావలా నిశ్శబ్ధవాతావరణంలో చతికిలపడిఉన్నది. ఆనం ఖరారుతో తెలుగుదేశం శ్రేణుల్లో మరోసారి ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఆత్మకూరు మాజీశాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, తెలుగుదేశంపార్టీ ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు గూటూరు మురళీకన్న బాబులు ఎన్నికల సమయాల్లో ఆనంకు సహకరించే విషయంపై చంద్ర బాబు నాయుడు రామనారాయణ రెడ్డికి గట్టి హామీ ఇచ్చినట్లు సమా చా రం. మరో వైపు వైఎస్ఆర్‌సిపి సిట్టిం గ్ శాసన సభ్యులు మేకపాటి విక్ర మ్‌రెడ్డి మారుతున్న సమీకరణలతో సంబంధం లేకుండా వినూత్న శైలిలో రాజకీయ కార్యకలాపాలు కొనసా గిస్తున్నారు. గ్రామాల్లో విజయీభవ యాత్ర పేరుతో ప్రనజలకు దగ్గరవుతున్నారు. మరోవైపు నియో జకవర్గ భవిష్యత్తు అభి వృద్ధికి ఒక నిర్ది ష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వెళ్ళ దానికి ఒక అజెండాను తయారు చేసు కొని ప్రజల ముందు ఉంచుతున్నారు. మొత్తంమీద నియోజకవర్గంలో మారు తున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో చేజర్ల, సంగం, ఏఎస్‌పేట, ఆత్మకూరు పట్టణ ప్రాంతాల్లో నాయకుల పార్టీ ఫి రాయింపులు జోరందుకునే అవకా శాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే ఆరు మండలాల పరిధిలో నాయకుల కదలికలపై ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిఘా నేత్రం వేసి ఉన్నారు. అయినప్పటికీ కొన్ని సమీకరణాలు వేగంగా మారే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



## మనుబోలులో బీజేపీ ప్రజాపోరు

**మనుబోలు, మార్చి 1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో బీజేపీ పార్టీ శుక్రవారం ఉదయం ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించింది. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు మూడు రోజుల పాటు గ్రామాల్లో బీజేపీ నాయకులు పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గనమల్లి వెంకట కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏ.మురళి, జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, సుధాకర్, వెంకయ్య, పి.అజయ్‌కుమార్‌రెడ్డి, ఎం.చిన్న, ఉగ్గుముడి చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో ఇళ్ల పట్టాలు పంపిణీ



**ఉలవపాడు, మార్చి1, ప్రభాతవార్త :** ఉలవపాడు రెవెన్యూ కార్యాలయంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను స్థానిక ఎంపీడీఓ విజయ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ సూపరింటెండెంట్ వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశాన్ని ఆయన చదివి వినిపించారు. ఉలవపాడు మండలంలో ఇల్లు లేని వారికి 1624 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎంపీడీఓ విజయ కుమారి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నవరత్నాలలోభాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇల్లులేని నిరుపేదలకు స్థలాలు పంపిణీ చేసి అనంతరం వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారని ఆమె తెలిపారు. అలాగే రెవెన్యూ కార్యాలయ సూపరింటెండెంట్ వీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి లబ్దిదారులు పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారని, ఈ పత్రాలను బ్యాంకులో కూడా పెట్టుకుని రుణాలు పొందవచ్చని ఆయన లబ్దిదారులకు తెలిపారు. 1624 పట్టాలు మండలంలో లబ్దిదారులకు అందించగా వాటిలో 1392 మంది లబ్దిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆయన తెలిపారు. అలాగే కొందరికి పేరు తప్పులు ప్లాట్ నెంబరు తప్పులు తదితర సమస్యలు వచ్చాయని, వాటిని కూడా సరి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ పట్టాలు పొందిన వారు రెండు సంవత్సరాలు లోపల తమ సొంత ఇంటిని నిర్మించుకోని యెడల దానిని రద్దు చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మానికల నాగలక్ష్మి, ఎంపీపీ వాయిలా మస్తానమ్మ, కోఆప్షన్ మెంబరు ఖాదర్ భాషా, రెవెన్యూ అధికారులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరుల ఆశయాఆలను కొనసాదిస్తాం!



**కలిగిరి, మార్చి01, ప్రభాతవార్త ;** యస్సీ లక్ష్యసాదనలో బాగంగా జాతి బిడ్డల భవిష్యత్తే ధ్యేయం గావర్గీక రణపోరులో అసువులు బాపిన మాదిగ అమర వీరులకు మార్చి01న మాదిగ అమర వీరుల సంస్కరణ దినో త్సవంసందర్భంగా కలిగిరి మండల యంఆర్‌పియస్ ఇన్చార్జీ యందిపోగు వెంగళరావు మాదిగ ఆద్వ ర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యంఆర్‌పియస నాయకులు మాట్లాడు తూ ఏలక్ష్యసాదనకోసం ఐతే అమరవీరులు అసువులు బాపారో అదేలక్ష్యాన్ని యంఆర్‌పియస్ వ్యవస్థాప కులుమహాజన నేతైన మందక్రిష్ణ మాదిగ అన్న గారి నాయకత్వంలో యస్సీ వర్గీకరణ సాదించి జాతి బిడ్డల భవిష్యత్‌కు పూలబాటలు వేసిఅమర వీరుల ఆశయాలు కొనసాగిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పియస్ మండల కన్వీనర్ రొడ్డా హజరత్‌మాదిగ్, కోకన్వీన ర్‌బొర్రా వెంగయ్య మాదిగ, సీనియర్ నాయకులు కూనిపోగు ఈర్మియా, పందల శ్రీనివాసులుమాదిగ, యంఎస్, ఎఫ్ నాయకలు ఐమూరి మోషేస్ మాదిగ, తుమ్మూరి సుదీర్, కర్రారాజు, గోసాల లక్ష్మీ నరిశింహ, చెరుకూరి ఇన్సాక్, గంగపట్ల దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప యాత్రలో మేకపాటికి బ్రహ్మరథం పట్టిన దుత్తలూరు మండలు ప్రజలు



**దుత్తలూరు, మార్చి1, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన దుత్తలూరులో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి నిర్వహించిన విజయసంకల్పయాత్ర కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు అడుగడుగునా పూలు చల్లుతూ హారతులతో ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు మేకపాటి కుటుంబం నుండి వచ్చిన నేను సేవ చేసుకునే భాగ్యం దొరికినందుకు సంతోషంగా ఉందన్నారు. 40సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఒక్క మేకపాటి కుటుంబం మాత్రమేననిఅదేవిధంగా అన్ని సంవత్సరాలపాటు మేకపాటి కుటుంబాన్ని ఆదరించిన ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లకాలం కృతజ్ఞుడినై ఉంటానని తెలిపారు. వైయస్సార్ పార్టీకి ప్రజలు కార్యకర్తలే ముఖ్యమని అవకాశాన్ని బట్టి పార్టీలు మారే నాయకులు కాదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రజల మద్దతు ఉన్న పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందని అలాంటి మద్దతు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మెండుగా ఉందని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అవినీతికి ఆస్కారం లేకుండా బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తుంది వైయస్సార్ ప్రభుత్వమన్నారు. నేడు ఆసరా పథకం కింద నేరుగా ప్రజల ఖాతాల్లోకి నగదును జమచేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజలను ఆర్థికంగా ఆదుకుంటారని తెలిపారు. కొన్ని రోజుల్లో రాబోయే ఎలక్షన్లలో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనని, ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని వైయస్ జగన్మోహన్‌రెడ్డిమరళా ముఖ్యమంత్రి అయ్యే విధంగా మొదటిఅడుగు ఉదయగిరి నియోజకవర్గం నుండి మొదలవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండలానికి చెందినదొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలు




**ఉలవపాడు, మార్చి 1, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి చదువుతూ ఆరో తరగతి ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు నిమిత్తం మార్చి 23వ తేదీ నుండి మార్చి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖాధికారి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 21వ తేదీ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటలకు వీరేపల్లి మోడల్ స్కూల్‌లో ఐదో తరగతి సిలబస్‌తో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మిగతా వివరాల కొరకు వీరేపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కాని మండల ఎంఈఓ కార్యాలయంలో వివరాల కొరకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రారంభమైన మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు



కలిగిరి, మార్చి01, ప్రభాతవార్త;కలిగిరిలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు శుక్రవారం ఉదయం9గంటలకు ప్రారంభమైనాయి. కలిగిరిలోని ఎపి మోడల్‌స్కూల్లోప్రారంభమైన ఈ పరీక్షలకు129మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా మొదటిరోజు 120మంది విద్యార్థులు హాజరైనట్లు ఆపాఠశాల ప్రిన్స్‌పాల్ శ్రీనివాసులు తెలిపారు. 9మంది హాజరుకాలేదన్నారు. ప్రాశాంత వాతావరణంలో పోలీసులు, అదికారుల పర్యవేక్షణలో విధ్యార్థులు పరీక్షలురాయడం జరిగిందన్నారు. విధ్యార్ధులకు అన్నిరకాల సదుపాయాలు కల్పించామని పరీక్షాసమయంలో తాగునారు. వైద్యాదికారుల పర్యవేక్షలమధ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.

## పదవి విరమణ చేసిన షేక్.కలీమ్‌ను ఘనంగా సన్మానించిన సిబ్బంది



**ఉదయగిరి, మార్చి1, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో గల దళితవాడకు సంబంధించిన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్.ఖలీం నేడి పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మండలపరిధిలోని వెంగల్‌రావునగర్ హైస్కూల్లో భోదన చేస్తున్న జ్యోతి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు షేక్.ఖలీల్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్, ఖలీం శిక్షణలో ఎంతోమంది విద్యార్థినీవిద్యార్థులు మంచి భవిష్యత్తును ఏర్పరుచుకున్నారని, విద్యార్థులు క్రమశిక్షణలో నడుచుకునే విధంగా ఆయన తీసుకున్న చర్యలు చాలా గొప్పవని తెలిపారు. విశ్రాంత ఉద్యోగిగా మారిన ఆయన మిగతా జీవితాన్ని కుటుంబసభ్యుల మధ్య సంతోషంగా గడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మస్తాన్‌వళీ, తోట శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యాలయానికి బీరువా బహూకరించిన అశోక్‌కుమార్



**ఉదయగిరి, మార్చి1, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని విద్యాశాఖ కార్యాలయానికి ఎంఈవో షేక్.మస్తాన్‌వలీ ఆధ్వర్యంలో పూర్వ ఏబిఎమ్ యుపి పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కినేని అశోక్‌కుమార్ బీరువాను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి అయిన లక్కినేని సత్యప్రకాష్ జ్ఞాపకార్థం విద్యాశాఖ కార్యాలయానికి బీరువాను బహూకరించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో తనతండ్రి పేరుమీద సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కాకర్ల



**ఉదయగిరి, మార్చి1, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో ఆటో డ్రైవర్ షేక్.మహ్మద్ రఫీ ఆకస్మికంగా చనిపోవడం ఆయన కుటుంబసభ్యులను తీవ్రంగా కలిచివేసింది. కుటుంబపెద్దను పోగొట్టుకుని దుఖంలో ఉన్న కుటుంబానికి అండగా నేనున్నానంటూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వెంటనే స్పందించి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద నగదును అందజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తనకు తెలియజేయాలని, తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఎప్పటికీ అండగా ఉంటానని తెలియజేస్తూ వారికి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరుపున ప్రగాడ సానుబూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాడెన్, మాభాషా, ఖాన్‌షా, పులి సందాని, ఉప్పుటూరి పెద్ద వెంకటయ్య, ట్రస్ట్ సభ్యులు కిరణ్‌చౌదరి, జల్సా యాదవ్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన నందిపాడు నాయకులు



**దుత్తలూరు, మార్చి1, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని దుత్తలూరు మండలంలోగల నందిపాడు గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన నాయకులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉండేల గురవారెడ్డి తన అనుచరులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వ్యక్తిగత కారణాల వలన వైసీపీ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రతికాముఖంగా తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దుత్తలూరు మండలానికి చెందిన 17పంచాయతీల వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సొసైటీ నాయకులు, రాజీనామాలు చేయనున్నారని తెలిపారు. 2, 3రోజుల్లో సభను ఏర్పాటు చేసి రాజీనామా చేయబోయే వారందరి తరుపున కార్యచరణ రూపొందించి రాబోయే రోజుల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వబోతున్నామో తెలియజేస్తామని తెలిపారు. అదే విధంగా దుత్తలూరు మండలంలో వైసీపీ పార్టీ పూర్తిగా ఖాళీ అవ్వబోతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత ఆర్మీలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నెల్లూరు అర్బన్, మార్చి1, ప్రభాతవార్త :** భారత ఆర్మీలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయ పరిధిలో నెల్లూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైయస్సార్‌కడప, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22లోగా దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఏప్రిల్ 22న కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జాయిన్‌ఇండియన్ ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ వెబ్సైట్ ద్వారా అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులపై అగ్ని వీర్ ఆఫీస్ అసిస్టెంట్/స్టోర్‌కీపర్ టెక్నికల్(ఆల్ ఆమ్స్) 8,10వ తరగతి విద్యార్థులపై అగ్నివీర్ (ట్రేడ్స్ మాన్(ఆల్ ఆమ్స్) ఉద్యోగాలకు 17 1/2 నుండి 21సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఎంపికలు జరుగుతాయని, అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఇళ్ళపట్టాల పంపిణీ - ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, మార్చి1, ప్రభాతవార్త :** ఆత్మకూరుమున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా ఇళ్ళపట్టాలు మంజూరై రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వాటిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, అధికారులు ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ముఖ్యమంత్రి ఇళ్ళపట్టాలను అందజేయడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ సైతం చేసి లబ్ధిదారులకు అందజేయడంతో వారి సంతోషం అవధులు దాటింది. నియోజకవర్గ వ్యాప్తంగా 4219మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు కావడంతో వారిఇక అందజేశారు. తమ పట్టాలను పొందేందుకు మహిళలు తమ కుటుంబాలతో సహా వచ్చి ఆనందంగా పట్టాలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి తెలిపిన హామీల్లో కీలకమైనది ఇళ్ళపట్టాల పంపిణీ యేనని జగనన్న ప్రభుత్వం పట్టా పొందిన ప్రతి ఒక్కరికి శాశ్వత ఆస్తి లభించినట్లైంది. పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తమ కుటుంబాలకు శాశ్వత ఆర్థిక భరోసా కల్పించారన్నారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి బ్యాంక్ రుణాలు అందజేస్తారన్నారు. ఇచ్చిన హామీని, చెప్పిన మాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మహిళల ఒదరూ ఆశీర్వదించాలని రాబోయే ఎన్నికల్లో 175కు 175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తామని పేర్కొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం



**వింజమూరు, మార్చి1, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా భవిష్యత్‌తరాల జాతిబిడ్డల భవిష్యత్ ముఖ్యమని ఎస్సీ వర్గీకరణ పోరులో అశువుల బాసిన మాదిగ అమరవీరులకు ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. వింజమూరులోని అరుందతీయవాడలో మాదిగ సోషలిస్ట్‌పార్టీ మండల ఇన్‌చార్జ్ జి.ఆనంద్‌మాదిగ ఆధ్వర్యంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఉద్యమంలో అమరులైన ఎందరో మాదిగ వీరులు నేటి తరానికి మార్గదర్శకులన్నారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించి జాతిబిడ్డల భవిష్యత్తుకు పూలబాటలు వేసి వారి ఆశయాలను నెరవేరుస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంగపట్ల నాగరాజు, గంగపట్ల వెంగళరావ్, మంగళ కిషోర్ , గంగపట్ల ప్రకాష్, మొద్దు మోహన్, గంగపట్ల పోలయ్య, కావలి నవీన్, మొద్దు శ్రీకాంత్, జి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి



**వింజమూరు, మార్చి1, ప్రభాతవార్త :** బాల్యవివాహాలను మహిళలంతా ఏకమై అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజకుమారి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని జబికెఆర్ ఎస్టీకాలనీలో సిడిపిఒ పద్మజకుమారి ఆధ్వర్యంలో భేటి బచావో-భేటి పడావో కార్యక్రమంలో భాగంగా కళాజాత నిర్వహించారు. కళాజాతలో బాల్యవివాహల వలన కలిగే అనర్ధాలను , గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు గురించి పాటలు, బుర్రకథల ద్వారా తెలియజేస్తూ ప్రజలను ఉత్సాహపరచి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పుట్టిన ప్రతి బిడ్డను చదివించాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఐసిడిఎస్ ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు ఏఏ పథకాలు అందిస్తున్నారో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, మహిళాపోలీస్ అశ్విని, కళాజాత బృందం ఎన్.చిరంజీవి, రవితేజ, శారద, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగరంలో బిజెపి ప్రజాపోరు యాత్ర




**అనంతసాగరం, మార్చి1, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి నేతలు కలసి ప్రజాపోరు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా పలు గ్రామాల్లో పర్యటించి ప్రధాని నరేంద్రమోడి దేశంలో రాష్ట్రంలో పదేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి కరపత్రాలు , కాలెండర్లు రూపంలో అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక పథకాలకు నిధులు ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటికి పేర్లు మార్చి స్టిక్కర్లు అందించుకొని ప్రజల్లో వారే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ ఈ రాష్ట్రంలో స్టిక్కర్ల ముఖ్యమంత్రి రాజ్యమేలుతు రాక్షసానందం పొందుతున్నారని దుయ్యబట్టారు. వేలకోట్ల ప్రజా ధనాన్ని ముఖ్యమంత్రి ప్రచార ఆర్భాటాలకు తగలేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజారెడ్డి, అల్లంపాటి రమణారెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రాజేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు



**చేజర్ల మార్చి 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమపథకాలు అమలు చేస్తున్నారని అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా మరోసారి ఆశీర్వదించాలని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలో శుక్రవారం నెన్నూరు, కొలపనాయుడు పల్లి గ్రామాలలో విక్రమ్‌రెడ్డి విజయిభవ యాత్రను నిర్వమించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి అందించిన సంక్షేమపథకాలు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయని తెలియజేశారు. జగనన్న పేదల ముఖ్యమంత్రి అని పేదల సంక్షేమం కోసం నిరంతరంపాటు పడుతున్నారని సూచించారు. గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని రెవిన్యూ సమస్యలు పరిష్కరించామని తెలిపారు. గ్రామస్తులు గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్ లేదని విక్రమ్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో స్పందించిన ఆయన మినరల్ వాటర్‌ప్లాంట్ త్వరలో ఏర్పాటు చేస్తామని గ్రామ ప్రజలకు హామి ఇచ్చారు. కాగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, ప్రజా ప్రతినిదులతో నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, వైకాపానా యకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వీపీఆర్‌ను కలిసిన నాయుడుపేట నాయకులు



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో నాయుడుపేటకు చెందిన పలువురు వైసీపీ నాయకులు పార్టీకి రాజీనామా చేసి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. నాయుడుపేట టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీపీఆర్‌కి తమ సంఘీభావం తెలియజేశారు. తామంతా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంటే నడుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయుడుపేట మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సేవలు స్ఫూర్తిదాయకం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రస్తుతం సమాజంలో ఒక స్థానంలో ఉన్న పూర్వ విద్యార్థులు తమను ఇంత వారిని చేసిన తాము చదివిన పాఠశాలకు ఏదైనా చేయాలనే సంకల్పాన్ని తీసుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆ పాఠశాల 1986-87 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు హరిబాబు, అనిల్‌కుమార్, మురళిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని 25 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను పాఠశాలకు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థులు తాము ఒక స్థాయికి వెళ్లిన తర్వాత తమకు ఇంతటి భవిష్యత్తు ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలలను గుర్తు చేసుకుని వారు కూడా పాఠశాలకు ఏదో విధంగా అభివృద్ధి చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత పురోభివృద్ధిలోకి వెళ్తాయన్నారు. ఇదే స్ఫూర్తిని ప్రతి విద్యార్థి తప్పక తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.- కష్టపి కాకుండా ఇష్టపడి చదవండి పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకుని తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని విజేత ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము గతంలో ఈ పాఠశాలలోనే చదివి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు తీసుకుని తాము ఈ స్థాయికి చేరుకున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఈ పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రథమ బహుమతి కింద రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ. 3 వేలు, తృతీయ బహుమతి కింద రూ. 2 వేలు అందజేస్తానని విద్యార్థుల కరతాల ధ్వనుమ మధ్య ప్రకటించారు. అనంతరం మైక్‌సెట్‌ను ప్రధానోపాధ్యాయురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమేష్‌బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## దివ్యాంగుల ఉచిత మెగా క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**కావలి రూరల్, మార్చి 1 ప్రభాతవార్త :** హైదరాబాద్ శ్రీ భగవాన్ మహావీర్ దివ్యాంగుల సహాయత సమితి, గుంటూరు శ్రీ రాజేంద్ర సూరిజైన్ సేవా సమితి సహకారంతో లాలుపురం వాస్తవ్యులు మంచాల రామయ్య ఆర్థిక సహకారంతో ఈ నెల 2,3 తేదిలలో గుంటూరు పొన్నూర్ రోడ్డు ఆంధ్రా ముస్లిం కాలేజి వద్ద బి కన్వేషన్ హాలు ఎదురుగా ఎల్ఆర్ గోడౌన్ వద్ద ఉచిత దివ్యాంగుల మెగా క్యాంప్, జైపూర్ కాళ్లు, చేతుల అమర్చుట, ఇతర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేస్తారని దీనిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు, అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు తెలిపారు.

## ప్రధాన కాలువ పనులకు ఎట్టకేలకు మోక్షం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీకి సంబంధించి ప్రధాన కాలువ రూపురేఖలు మార్చేందుకు ఎట్టకేలకు పంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది. ప్రస్తుతం ఈ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఈ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలా ప్రకాష్, ఏఈ జగదీష్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ చేపట్టే ఈ పనులు నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్దేశించిన నేఇయమ నిబంధనలకు లోబడి చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ, ఉపసర్పంచ్ మైనుద్దీన్, వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నూతన వధువుకు తాళిబొట్టు బహుకరించిన శానం కృష్ణ దంపతులు



**కావలి రూరల్, మార్చి 1 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన శానం కృష్ణ, దివ్యప్రణీత దంపతులు ఆధ్వర్యంలో శనివారం వివాహం జరుపుకోబోతున్న అదే వార్డులోని నూతన వధువు జయలక్ష్మి తల్లికి ఐదుగురు ముత్తైయిదుల చేతుల మీదుగా రెండున్నర సవర తాళిబొట్టు, చీర, జాకెట్‌ను బహుకరించారు. అనంతరం నూతన వధువును నిండునూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆశీర్వదించారు. వధువు తల్లి శానం కృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శానం కృష్ణ మాట్లాడుతూ నూతన వధువుకు తాళిబొట్టును అందజేయడం సంతోషంగా వుందన్నారు. 18వ వార్డు ప్రజలందరూ నా కుటుంబ సభ్యులతో సమానమన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా మా వంతు సహాయ సహకారాలు అందిస్తూ జీవితాంతం అండగా వుంటానన్నారు. రానున్న రోజులలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానం కృష్ణ సతీమణి దివ్యప్రణీత, కృష్ణవేణి, ఆదిలక్ష్మి, విజయ, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** కోవూరు మండ లం లోని గ్రామాల్లో ప్రస్తుతం వివి ధ పథకాల కింద జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగ వంతం కావాలని జిల్లా పరిషత్ సీఈవో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కోవూరు మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఎంపీపీతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం, 15వ ఆర్థిక సంఘం నిధులు, జలజీవన్ మిషన్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. చేపట్టే పనులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి వేగవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రామాంజనేయులు, ఎంపీపీ టి. పార్వతి, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ రాజ్ ఏఈ పరమేశ్వరలింగం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ విజయశ్రీ నిశితంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ , జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కోవూరు మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే సెక్టోరియల్ అధికారులు పరిశీలన చేపట్టారు. తాజాగా తహసీల్దార్ కూడా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు అన్ని వసతులు ఈ పోలింగ్ కేంద్రాల్లో ఉన్నాయా అనే విషయాన్ని ఆమె నిశిత పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

## బండి రామిరెడ్డి పార్థీవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రామిరెడ్డి

**బిట్రగుంట, మార్చి 1 ప్రభాతవార్త :** బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామంలో శుక్రవారం వైసిపి పార్టీ నేత బండి రామిరెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంకట గ్రామ వైసిపి నేతలు పాల్గొన్నారు.

## అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారణ చేపట్టిన జిల్లా రిజిస్ట్రార్



**అల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త :** అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదులపై జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ విలేకర్లతో మాట్లాడుతూ అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్న హరిప్రసాద్ అదే కార్యాలయం వద్ద స్టాంప్ వెండర్లు గోపినాథ్, తాతారావు, విజయలక్ష్మి, రమేష్‌లపై పూర్తి స్థాయి పత్రాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. స్టాంప్ వెండర్లు ప్రజలకు స్టాంప్‌లు అందించకుండా వారి వద్దే డాక్యుమెంటేషన్ చేయించుకుంటేనే స్టాంప్‌లు అందజేస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు. వారు చేసిన తప్పిదాలను సరైన పత్రాలతో హరిప్రసాద్ ఫిర్యాదు చేశాడని వాటిపై వారిని విచారించగా పూర్తి స్థాయి నివేదికను పై అధికారులకు అందజేస్తున్నామని జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు తెలిపారు. స్టాంప్ వెండర్లు వారి కేటాయించిన పరిధిలోనే స్టాంప్‌లు విక్రయించాలని స్టాంప్ వెండర్లు దస్తావేజులు చేయరాదని ఆయన తెలిపారు. ఎవరికి కేటాయించిన పనులు వారు మాత్రమే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మిప్రసన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో 3,10 తేదిలలో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

**అల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త :** అల్లూరు మండల పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎస్ఆర్ ట్రస్ట్‌లోని దేవిరెడ్డి శారద ప్రైమరీ స్కూలు నందు ఈ నెల 3వ తేది, ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు ఈ నెల 10వ తేది అడ్మిషన్ల కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని డిఎస్ఆర్ ట్రస్ట్ యాజమాన్యం తెలిపింది. ఆసక్తి కల్గిన పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరై విద్యార్థులకు వారి ఆధార్‌కార్డు తీసుకొని ఉదయం 8.30 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

## టీడీపీలో చేరిన లక్ష్మీనరసింహపురం వైసీపీ నేతలు



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలో 35వ డివిజను లక్ష్మీనరసింహపురంకి చెందిన మౌలాలి, మహేంద్ర, షాకీర్, కనక, అజయ్ వారి మిత్రబృందం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానన్నారు. రూరల్ నియోజకవర్గంలో చరిత్రలో కనివినీ ఎరుగనిరీతిలో, భవిష్యత్తులో మళ్ళీ రావాలన్నా కూడా రాని అతిపెద్ద మెజార్టీతో టీడీపీ జనసేనల కూటమి కైవసం చేసుకోనుందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి, చంద్రనాగ్, షేక్ షంషుద్దీన్, లక్ష్మిరెడ్డి, కుమార్ రాజా, చీపినాపి రవి, కార్తీక్, గిరీష్‌కుమార్‌యాదవ్, అంకోష్‌నాయుడు. మాముదూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలాలు ఎస్సీ వర్గీకరణతో జాతికి మేలు ఎంఎస్‌పి నేతలు

**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** అమరవీరుల యొక్క త్యాగ ఫలాలు త్వరలోనే ఎస్సీ వర్గీకరణ ద్వారా యావత్ జాతి మొత్తం అనుభవించే రోజులు దగ్గరలోనే వున్నాయని ఎంఎస్‌పి నేతలు తెలిపారు. మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద శుక్రవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరవీరులకు నివాళుల ర్పించారు. జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఎంఎస్‌పి గౌరవాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు గ్యార జానకిమాల, జిల్లా అధికార ప్రతినిధి చేవూరు కిరణ్‌కుమార్ మాదిగలు పాల్గొని మాట్లాడారు. అమరవీరుల ప్రాణత్యాగానికి నిజ మైన నివాళి ఇది కాదని ఎస్సీ వర్గీకరణ చేసినప్పుడేనన్నారు. న్యాయం మన వైపు వుందన్నారు. సుప్రీం కోర్టులో న్యాయం గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడ్‌పేరు కొండ య్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిజేటి రామమోహన్‌మాదిగ, నియోజకవర్గ ఎంఎస్‌పి అధ్యక్షులు అక్కిలిగుంట ఏసుమాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఐమూరి మహేష్ మాదిగ, ఎంఎస్‌పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య మాదిగ, కావలి మండల అధ్యక్షులు కత్తి బుజ్జిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రసూల్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మాదిగ, మనోజ్‌కుమార్ మాదిగ, కత్తి శ్రీకాంత్ మాదిగ, చేవూరు శివకుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నేతల్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

**కావలి, మార్చి 1 ప్రభాతవార్త :** కావలి పట్టణ కసాయి వీధిలోని మౌలానా గులాం రసూల్, మసీదు ప్రిన్సిపాల్ కుమారుడు సయ్యద్ మౌలానాలు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అనుయులతో వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విష్ణు వెంట గోసల గోపాల్‌రెడ్డి, సర్దార్ కిర్మాణి, పాలవల్లి పద్మనాభరెడ్డి, సతీష్‌రెడ్డి, ఎస్.కె.బాబు, అమృత వాటర్ మోహన్, పంగా వెంగళ్‌రెడ్డి, కె.గోపీకృష్ణంరాజు, మద్దులూరి కొండల్, దద్దాల ప్రభాకర్ గౌడ్, ఉప్పాల సుధాకర్‌గౌడ్, అప్పల కళ్యాణ్‌చక్రవర్తి, మస్తాన్‌రెడ్డి, సుంకు సత్యం, దరిశి సురేష్, రమేష్, మళ్లీ రమణ, ఎస్.కె.సుల్తాన్, కొన్నం తిరుమలరెడ్డి, ఎస్.కె.కాలేషా, ప్రభాకర్‌రెడ్డి, టి.డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో రజకులు చేరిక



**బిట్రగుంట, మార్చి 1 ప్రభాతవార్త :** బోగోలు మండలం నుండి రజక సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 20 రజక కుటుంబాలు కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బట్టల మలినాన్ని ఎలా అయితే వదలగొడతారో అలా ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదలగొట్టాలని రజకులకు పిలుపునిచ్చారు. రజకులకు సంబంధించి చంద్రబాబు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వైసిపి ప్రభుత్వంలో రజకులకు ఎలాంటి పథకాలు అందలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** కోవూరులోని టీఎన్‌సీ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. పరీక్ష ప్రారంభం రోజు కావడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పరీక్షా కేంద్రానికి వచ్చారు. మొత్తం ఈ పరీక్షలకు శుక్రవారం 351 మంది హాజరు కావాల్సి ఉండగా.. 30 మంది పరీక్షలకు హాజరు కాలేదని పరీక్షల అధికారి షఫియా భాను తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు కూడా చపట్టడం జరిగిందన్నారు. శనివారం ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం 339 మంది పరీక్ష రాస్తారన్నారు.

## 160 సీట్లు టిడిపివే : పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికలలో టిడిపికి 160 సీట్లు గ్యారెంటీ అని కోవూరు నియోజకవర్గం టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం 5 వవార్డులో జరిగిన ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల విసిగి పోయారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో వైసిపి మోసపూరిత పాలనకు బుద్ధి చెబుతారని అన్నారు. ఎక్కడ చూసిన సిద్ధం అనే బోర్డులు కనబడుతున్నాయని ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు టీడీపికి ఘన స్వాగతం చెబుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా రేబాలలో పెద్దఎత్తున టిడిపిలో చేరిన వారిని దినేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో అధికారపార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, మండపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బిసినాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు ,దుగ్గిశెట్టి హరినాద్‌చ మైనార్టీ నాయకులు బచ్చాభాయి, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, శంకర్, ఇమ్మడి శెట్టి గోవిందయ్య, అక్తర్, షబ్బీర్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘననివాళ్లు



**నెల్లూరు టౌన్, మార్చి 1, ప్రభాతవార్త :** మాదిగ అమరవీరులకు శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్ నాయకులు ఘన నివాళులర్పించారు. నెల్లూరు నగరం కొండయ్యపాలెం గేటు సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనం నందు ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణయ్య మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు, నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ ఈసందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో నడిచి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో వర్గీకరణ పోరుబాటలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకి నడవాలని, వారి ప్రాణ త్యాగానికి మాదిగ జాతి ఎప్పుడు రుణపడి ఉంటుందని అన్నారు. జాతి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఏబీసీడీ వర్గీకరణకై అమరులై అశువులు బాసిన వారు అనుకున్న వర్గీకరణ సాధించి అమరులకు అంకితం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, పాండిచ్చేరి కో ఇన్‌ఛార్జీ తాలూరి శేషయ్య మాదిగ, వీహెచ్‌పీఎస్ నాయకులు గూడూరు వెంకటరమణయ్య, సీనియర్ నాయకులు ఆవులు నాగేంద్ర, జిల్లా నాయకులు చిట్టిబాబు, వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కిషోర్, ఎంఈఓఎఫ్ జిల్లా నాయకులు జయరాజ్ మాదిగ, జిల్లా సెక్రటరీ పరుసు వరప్రసాద్, ఎంఎస్పీ మనుబోలు మండల కన్వీనర్ తాటిపర్తి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అవసరాలపై సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలి



**కావలి రూరల్, మార్చి 1 ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో ముఖ్యమైన మౌలిక సదుపాయాలపై సర్పంచ్‌లు అవగాహన కలిగి వుండాలని ఎపిఎస్ఐఆర్‌డి రాష్ట్ర పరిశీలకులు జి.రాజ్యలక్ష్మి తెలిపారు. కావలి ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం కావలి, బోగోలు, కొండాపురం మండలాలకు సర్పంచ్‌లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఐఆర్‌డి ఆధ్వర్యంలో ఇండియన్ స్టాండెడ్స్‌పై గ్రామ స్థాయి అవగాహన కల్పించారు. జాతీయ రిసోర్స్ పర్సన్ అరుణ్ కావలి, బోగోలు, కొండాపురం మండలాల సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. మధ్యాహ్నం అల్లూరు, జలదంకి, దగదర్తి మండలాల సర్పంచ్‌లకు, కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో రాధమాధవీలత, ఎంపిడివో కృష్ణమోహన్‌రావు, మండల పరిపాలనాధికారి శ్రీధర్‌బాబు, ఇవోపిఆర్‌డి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, వైసీపీ మాజీ జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో శనివారం చేరుతున్న తరుణంలో, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నగరానికి సమీపాన గొలగమూడిరోడ్డులో ఉన్న వీపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఉదయం 10గంటల 30 నిమిషాలకు జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శుక్రవారం ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో కోరాడు.

## వేమిరెడ్డితో భేటీ అయిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త** 40 ఏళ్ల పులివెందుల రాజకీయాన్ని మార్చిన పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని వేమిరెడ్డి నివాసంలో భూమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మార్చి2వ తేదీ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ పార్టీలో చేరనున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో భేటీ అయ్యారు. జిల్లా రాష్ట్ర రాజకీయాలపై పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్, మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఇప్పటికే ఈ విషయమై యువతలో అవగాహన కల్పించేలా సదస్సు కూడా నిర్వహించడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఆయన రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో నూతన ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందన్నారు. ఆ జాబితాను పరిశీలించి అందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా వేరే ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుతం నివశిస్తున్న ప్రాంతానికి బదిలీ చేసేందుకు ఫారం -8ను ఉపయోగించుకోవాలన్నారు.ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధు, రవికుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

## రూ. 40 లక్షల వ్యయంతో ఆర్అండ్‌బీ అతిథి గృహానికి పూర్వ వైభవం



**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** కోవూరులోని ఆర్‌అం డ్‌బీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అతిథిగృహానికి ఎట్టకేలకు పూర్వ వైభవం వచ్చింది. ఎప్పుడో 60 సంవత్సరాల క్రితం ఈ అతిథి గృహాన్ని నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి నేటి వరకు తాత్కాలిక మరమ్మతులు చేప దుతున్నారే తప్ప శాశ్వత మైన నిర్మాణ పనులు చేపట్టిన దాఖలాలు లేవు. ముఖ్యంగా నియోజకవర్గానికి మండల కేంద్రమైన కోవూరులో ఉన్న ఈ అతిథి గృహంలో ఆశిం చిన ఏర్పాటు ఉండేవి కావు. దీంతో కోవూరుకు ఎవరైనా ఉన్నతాధికారి వస్తే విశ్రాంతి కోసం నెల్లూరుకు వెళ్తున్నారే తప్ప ఉన్న ఈ ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని ఆశించిన మేర వినియోగించుకున్న దాఖలాలు లేవు. ఎట్టకేలకు ప్రభుత్వం ఈ ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని నిర్మించేందుకు 40 లక్షల నిధులను విడుదల చేయడం జరిగింది. దీంతో ఈ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా ఆర్‌అండ్‌బీ అధికారులు తగు చర్యలు చేపట్టారు. మొత్తం మీద ఇన్ని సంవత్సరాలకు ఈ అతిథి గృహానికి నూతన హంగులు తెచ్చేలా చర్యలు తీసుకోవడం పట్ల కోవూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 1100 ఇళ్ల పట్టాలు ఇచ్చాం- ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, మార్చి 1, ప్రభాతవార్త** 2019 ఎన్నికల్లో చెప్పిన ప్రతి మాట మేము నిలబెట్టుకున్నామని, 11 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని నెల్లూరు నగర ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్ అహ్మద్ అన్నారు. నెల్లూరు నగరంలోని 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీ ప్రాంతంలో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎండీ ఖలీల్ అహ్మద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే అనిల్‌కుమార్ చేసిన అభివృద్ధితో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. 2019 ఎన్నికల ముందు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ ఇచ్చిన మాట ప్రకారం భగత్‌సింగ్ కాలనీలో 1100 ఇళ్ల పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాలు పడి వరదలు వచ్చినప్పుడు భగత్‌సింగ్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అక్కడే పెన్నా నది ఒడ్డున రూ.100 కోట్లతో రీటైనింగ్ వాల్ కూడా నిర్మిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీని బలపరిచి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ సఫియా బేగం, నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటంరెడ్డిని కలిసిన వేమిరెడ్డి



**అల్లూరు, మార్చి 1 ప్రభాతవార్త** అల్లూరులో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కాటంరెడ్డిని కలిశారు. దాదాపు గంట సేపు ఇరువురు నేతలు ఏకాంతంగా మంతనాలు జరిపారు. అయితే వారి భేటికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించకుండా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ వెళ్లిపోయారు. అనంతరం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయమని వేమిరెడ్డి కోరారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో నేను పోటీ చేస్తుండగా మీకు సహకరించలేనని చెప్పానని విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## రూ.7వేలకోట్ల పైచిలుకు దోపిడీ

**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** పేదలకు ఇచ్చే భూముల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్ర వ్యాప్తంగా రూ.7వేలకోట్ల పైచిలుకు దోపిడీ చేశారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపాడు. శుక్రవారం నగరంలోని 52వ డివిజన్లో అబ్దుల్‌అజీజ్ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ నగర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పొంగూరు నారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు అందించే భూములను వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ బంధువులు, బినామీల పేర్లతో వేలాది ఎకరాలను నిరుపేదల కోట్ల విలువచేసే భూముల కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించాడు. టీడీపీ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ బయటపెడతామని, తిరిగి పేదలకు అందచేస్తామన్నాడు. ఏడాదికి ఐదులక్షల చొప్పున మొత్తం పాతికలక్షల ఇళ్ళను నిర్మించి ఉచితంగా ఇస్తానని హామీఇచ్చి జగన్ మాటతప్పాడని తెలిపాడు. ఉచితంగా ఇవ్వకపోగా గృహనిర్మాణం పేరుతో పేదలని అప్పులపాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఓటీఎస్ పేరుతో ఎన్టీఆర్, చంద్రబాబు ఉచితంగా ఇచ్చిన ఇళ్ళకు బలవంతంగా రూ.10వేల నుంచి రూ.50వేలు వసూలు చేశాడన్నారన్నాడు. చంద్రబాబు రెండుసెంట్లు ఇస్తే దాన్ని సెంటుకు కుదించి, ఊరికి దూరంగా నివాసయోగ్యం కాని పట్టా ఇచ్చాడన్నాడు. టీడీపీ ఐదేళ్ళపాలనలో సుమారు 14లక్షల గృహాలు నిర్మించి ఇచ్చామని, గ్రామీణప్రాంతాల్లో 8లక్షల ఇళ్ళు పట్టణ ప్రాంతాల్లో 3లక్షల ఇళ్ల గతంలో నిర్మాణంలోనే ఆగిపోయని 3లక్షల ఇళ్ళను నిర్మించామని చెప్పాడు. టీడీపీ ప్రభుత్వం రాగానే పేదల సొంత ఇంటి కల నెరవేర్చుతామని అజీజ్ అన్నాడు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, వెంకయ్యయాదవ్, పాషామొహిద్దీన్, పిగిలం సుధీర్, పొంగూరు సుబ్బారెడ్డి, నూర్జహాన్, బుష్రా తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపుకొట్టిన జగన్



**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** నిరుపేదలకు కడుపునిండా అన్నంపెట్టే అన్నాక్యాంటీన్లను తీసేసి వారి కడుపు కొట్టిన దుర్మార్గుడు జగన్ అని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు సింధూర మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని 44వ డివిజనులో బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో సింధూర పాల్గొని ఇంటింటికి ప్రచారం చేస్తూ, కరపత్రాలను అందిస్తూ, రానున్న ఎన్నికల్లో నారాయణని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకోసం ఎన్నో సంక్షేమ పథకాలను రద్దుచేసి జగన్ వారిని ఆర్థికంగా దెబ్బతీశాడని ఆమె ఆరోపించారు. 2014 నుంచి 2019వరకు నగరాన్ని అభివృద్ధి చేసింది నారాయణేనన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను విస్మరించడంతోపాటు నిరుపేదలకి ఇళ్ళు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు, నగరంలో నారాయణలతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తేనే పిల్లలభవిష్యత్తు సైతం బాగుంటుందని సింధూర అన్నారు.2024 ఎన్నికల్లో టీడీపీ జనసేనల కూటమిదే అధికారమని ఆమె ధీమావ్యక్తంచేశారు. ఈ కార్యక్ర మంలో పిట్టి సత్యనాగేశ్వరరావు, గుడి ఏడుకొండలు, కారం మహేష్, రాజేంద్రరెడ్డి, హరి, కోకు మహేం ద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య,వెంకటేష్, రమేష్‌నాయుడు,రియాజ్, అల్తాఫ్, రమేష్ పాల్గొన్నారు.

## క్రైస్తవులను దగా చేసేందుకు సిద్ధమైన జగన్




**నెల్లూరు మార్చి 1, ప్రభాతవార్త-వైద్యం** క్రిస్టియన్లని మరోసారి మోసం చేసేందుకు జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాసు, క్రిస్టియన్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరందూరు సురేంద్రబాబులు మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో స్వామిదాసు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 75వేలమంది క్రిస్టియన్ పాస్టర్లు ఉంటే 10శాతం మందికి మాత్రమే గౌరవవేతనం ఇస్తున్నాడని, మిగిలిన వారికి వేతనాలు ఇవ్వకుండా దగా చేస్తున్నాడని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో చర్చిలు, బరియల్‌గ్రౌండ్‌లు, క్రిస్టియన్ల కాలనీలు ఎన్ని నియోజకవర్గాల్లో కట్టించారో చెప్పాలని దాసు ప్రశ్నించాడు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చర్చిల నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తానని చెప్పి మా ఓట్లతో అధికారంలోకి వచ్చాడన్నారు. ఎన్నికల అనంతరం క్రిస్టియన్ల అభివృద్ధిని విస్మరించాడని విమర్శించాడు. క్రైస్తవులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు, క్రిస్టియన్ కార్పొరేషన్ సైతం నిర్వీర్యం చేశాడని, దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా, ఆస్తులను దోచుకుంటున్నా పట్టించుకోకుండా ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో క్రిస్టియన్లపై ప్రేమని ఒలకపోస్తున్నాడన్నారు. క్రిస్టియన్లు ఆర్థికంగా ఎదగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికిపంపి,చంద్రబాబుని సీఎంచేసుకోవాలని క్రిస్టియన్ సోదరులకు వారు విజ్ఞప్తిచేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం




**సైదాపురం, మార్చి 1, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిదని ఏవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని చాగణం రాజు పాలెంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం శివ కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా పేదలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. చాగణం గ్రామంలో 460 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సుమతి, వైసీపీ నాయకులు నందిమండలం అభిరాజ్, వైద్యులు పాల్గొన్నారు.

## 131 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు



**వరికుంటపాడు, మార్చి 1, ప్రభాతవార్త :** నిబంధనలకు విరుద్దంగా బెల్టు షా పులకు మద్యం సరఫరా చేస్తున్న వ్య క్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 131 మద్యం బా టిల్లను స్వాధీనం చేసుకున్న ఘటన మండలంలోని గొల్లపల్లి శివారు ప్రాం తంలో చోటుచేసుకుంది.ఎస్సై తిరు పత య్య తెలిపిన వివరాల మేరకు ప్రకాశం జిల్లా పామూరు గ్రామానికి చెందిన సయ్యద్ గఫూర్ అను వ్యక్తి పామూరు నుండి మద్యం బా టిల్లను తరలిస్తున్నారనే సమాచారంతో గొల్లపల్లి శివారు ప్రాంతంలో అతనిని అదుపులోకి తీసుకోగా ,అతని వద్ద వివిధ రకాల 151 మద్యం బాటిల్లను స్కూటిలో తరలిస్తుండగా స్వాధీనం చేసుకొని,స్టేషన్‌కు తరలించామనీ అనంతరం కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తిరుపతయ్య తెలిపారు.ఆయన కానిస్టేబుల్ లు లోకసాని ప్రసాద్,హోంగార్డు విరుచ్చి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అజెండాలో 73వ అంశాన్ని తొలగించాలి



**ఆత్మకూరు, మార్చి1, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపల్ జనరల్‌బాడీలో పొందుపరచిన 73వ అంశాన్ని తీసివేయాలని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి శుక్ర వారం ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ లాల్‌ఫజుల్లాకు వినతిపత్రం అందజేశారు. నారంపేటలో ఏర్పాటు చేసి ఉన్న సెజ్‌కు సోమశిల నుండి ఆత్మకూరు వచ్చే మంచినీటి పైప్ ద్వారా నీటి కేటాయింపును భాస్కర్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మకూరు మెట్టప్రాంత దాహార్తిని తీర్చేందుకు అప్పటి శాసనసభ్యులు, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఒక ప్రత్యేక పథకాన్ని తీసుకొని ఈ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారన్నారు. నారంపేట సెజ్‌లో ఇంతవరకు ఎలాంటి పరిశ్రమలు రాకుండా నీటిని కేటాయించాలని అజెండాలో చేర్చడం హాస్యా స్పదంగా ఉందన్నారు. కేవలం ఎన్నికలు సమీపిస్తున్నందువలనే అధికారపార్టీ ఈ నిర్ణయం చేస్తుందని దీన్ని అఖిల పక్షాల సారధ్యంలో పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు. నారంపేట సెజ్ ప్రాం తంలో పరిశ్రమలు ఏర్పాటయిన తర్వాత నీటి విడుదలకు ఎలాంటి తమకు ఎలాంటి ఇబ్బంది లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి పాల్గొన్నారు.

## మేధస్సు దైవ ప్రసాదం : మాజీ ఎంపి మేకపాటి



**మర్రిపాడు, మార్చి1, ప్రభాతవార్త :** మేధస్సు అనేది దేవ ప్రసాదమని చిన్న కుటుంబాల్లో పుట్టినా చదువుతో ఎంతో ఎత్తుకు ఎదిగిన వారున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచు కొని కష్టపడి చదవి అభివృద్ధిలోకి రావాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాభివృద్ధికోస ం ఏర్పాటు చేసి న ఎడిఎఫ్ ద్వారా బ్రాహ్మణపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు ఎక్సైర్స్ సంస్థ సహకారంతో అంద జేసిన డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభోత్స వ కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తో కలసి ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువు కునేలా ఆయన కృషి చేస్తున్నా రన్నారు. ప్రపంచంతో మన విద్యార్థులు పోటీ పడేలా తీర్చిదిద్దే ఉన్నత లక్ష్యంతో ఉన్నారని, విద్యార్థులు కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకో వ లాని సూచించారు. బ్రాహ్మణపల్లి పాఠశాల అభివృద్ధికోసం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ పూర్తి సహ కారంఅందిస్తారని పాఠశాల విద్యార్థులందరూ మెచ్చేలా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట ఆలడుతూ సీడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఆర్.చంద్ర మౌళీశ్వర్‌రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం నేతృత్వంలో సీడ్స్ సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని 100 పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేసే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని ఇప్పటివరకు 25పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూములను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తర్ఫీదు నివ్వాలని దీంతో భవిష్యత్తులో ప్రపంచంతో పోటీపడే విధంగా విద్యార్థులు తయారవుతున్నారు. రాజకీయా లకు అతీతంగా ఆత్మకూరు నియోజకవర్గంలో అవసరమైన అభివృద్ధి, మౌళిక వసతులు, విద్య, వైద్యం, వ్యవసాయాభివృద్ధి ఏర్పాటు చేసిందే ఎడిఎఫ్ అని దీని సేవలు నిరాటంకంగా కొనసాగుతాయని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ




**మర్రిపాడు, మార్చి1, ప్రభాతవార్త :** మండలంలోని చాబోలుకు చెందిన నరసాపురం తిమ్మయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన లక్షరూపాయల చెక్కును ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ,నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డిలు అందజేశారు. శుక్రవారం బ్రాహ్మణపల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎడిఎఫ్ ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూముల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎంపిలు నరసాపురం తిమ్మయ్యకు మంజూరైన చెక్కును అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదవారందరినీ ఆదుకునే లక్ష్యంతో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసి బాధితులను ఆదుకుంటున్నారని ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్ళీ అందరూ ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 31 లక్షల మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చిన ఘనత వైసిపిదే



**బుచ్చి మార్చి 1 ప్రభాతవార్త** రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడమే కాకుండా ఆ పట్టాలు రిజిష్టేషన్ చేసి వారికి ఆస్తి హక్కు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచా యితీలోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో రిజిష్టేషన్ పట్టాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు చంద్రబాబునాయుడు కేసులు పెట్టడం ద్వారా కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చే సంక్షేమపథకాలు అన్ని ఆపివేస్తాడని అన్నారు. వైసిపి పార్టీ మహాసముద్రం లాంటిది అధికారంలోకి వచ్చాక ఎంతో మంది పార్టీలోకి వచ్చారని తరువాత వెళ్లిపోయారని పరోక్ష విమర్శలు చేశారు. ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం యువజన అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, బుచ్చి రెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్మన్ మోర్ల సుప్రజ, కమీషనర్ రమణబాబు, నగర అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, రూరల్ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,మోర్ల మురళీ,డాక్టర్ అల్లాబక్ష,పఠాన్ మహబూభాషా, కౌన్సిలర్లు కోటంరెడ్డి లలితారెడ్డి,షేక్ షాహుల్, షేక్ షకిలా బేగం, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ రహమత్‌భాషా, కె.యానాదిరెడ్డి,రాచూరు సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీదేవి, బిట్రగుంట ప్రమీలమ్మ, కోడూరు మధుసూదన్‌రెడ్డి, వైసిపినాయకులు పత్రిబాబు, శ్రీకాంత్‌రెడ్డి, జొన్నవాడనాయకులు సాగర్,మురళీ,పెనుబల్లి నాయకులు ఓడా పెంచలయ్య,పిడుగు మధు, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్, మినగల్లు సర్పంచ్ పూజిత, ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ కమీటి సభ్యురాలు బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్,చింతం చలపతి,అవినాష్‌రెడ్డి,రేబాల నాయకులు సుబ్బారెడ్డి,దయాకర్‌రెడ్డి,రత్నం ,చెల్లాయపాళెం వెంకయ్య,కృష్ణారెడ్డి ,జైరామిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్.అల్లాబక్ష,పలువురు వైసిపినాయకులు.కార్యకర్తలు ,పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించిన మేకపాటి



ఉదయగిరి,మార్చి1,ప్రభతవార్త ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్లకు వందనం కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా నిలిచి నామమాత్రపు జీతాలతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు చేరుస్తున్న వాలంటీర్ల కృషి అభినందనీయమని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనా విధానం ఆమోగమని కొనియాడారు.అవినీతికి,అలసత్వానికి తావులేకుండా ప్రభుత్వం అందించే పథకాలను సకాలంలో ప్రజల వద్దకు చేరి వారి అభ్యున్నతికి పాటుపడుతున్న వాలంటీర్ల వ్యవస్థను అభినందిస్తూ సేవారత్న,సేవామిత్ర,సేవావజ్ర లాంటి బిరుదులతో నగదు పురస్కారాలు అందించి వారిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం రానున్న రోజుల్లో వాలంటీర్ల వ్యవస్థను మరింత బలపరిచే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలను పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకుంటేనే ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతాయని,లేనిపక్షంలో ప్రజల అభివృద్ధిని ప్రతిపక్షాలు అడ్డుకుంటాయని తెలిపారు.కావున ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోబడకుండా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ, వైసీపీ నాయకులు మూలే వినయ్‌రెడ్డి,అక్కి భాస్కర్‌రెడ్డి,మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,వెంగల్‌రెడ్డి,సుభాని,గాజుల తాజుద్దీన్,ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి తిరుపతయ్య,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.